# ఛీ...

సోమరాజు కూతురు తులసికి హైదరాబాదునుండి సంబంధం వచ్చింది. పెళ్ళి చూపులయ్యాయి. అబ్బాయికి అమ్మాయి నచ్చినట్టే.... ఇచ్చిపుచ్చుకోడాలు గురించి మాట్లాడ్డం ఒక్కటే మిగిలింది. కట్నం విషయంలో కూడా వాళ్ళకి పెద్ద పట్టింపులేమీ లేవు. కాబట్టి సంబంధం కుదిరినట్టే.

పెళ్ళికొడుకు హైదరాబాదులో సెక్రటేరియట్‌లో పనిచేస్తున్నాడు.

"అమ్మాయి నచ్చింది....సంబంధం కుదిరిపోయిందని చంకలు గుద్దుకుంటే సరిపోదు...." అంది భార్య విశాలాక్షి సోమరాజు బుగ్గమీద గారిగా పొడుస్తూ.

"మరి ఏం గుద్దుకుంటే సరిపోతుంది?"

ఘొల్లున నవ్వాడు సోమరాజు తనువేసిన జోక్కి తనే నవ్వుకుంటూ.

విశాలాక్షి కోపంగా చూసింది.

"నవ్వండి....నవ్వండి ...అబ్బాయి బుద్ధిమంతుడు కాపోతేఅప్పుడు అతనూ, మన అమ్మాయి కొట్లాడుకోవడం ఎలాగూ తప్పదు. అప్పుడు సరిపోతుంది" అంది బుగ్గమీద పొడుస్తూ.

"ఇంతకీ ఏమంటావ్?" బుగ్గ రుద్దుకుంటూ అడిగాడు సోమరాజు.

"మీరు హైదరాబాదు పెళ్ళి కుర్రాడు ఎలాంటివాడో ఎంక్వయిరీ చెయ్యండి....హైదరాబాదులో మీ స్నేహితుడు రామారావు కూడా సెక్రటేరియట్‌లో పని చేస్తున్నాడుగా....అతని ద్వారా కుర్రాడి వివరాలు కనుక్కోండి."

సోమరాజు బుగ్గమీద మళ్ళీ పొడిచింది విశాలాక్షి.

సోమరాజుకి భార్యచెప్పిన సలహా నచ్చింది.

"అలాగే.... రేపే హైదరాబాదు వెళ్తాను గానీ.... ఇంత నన్నుబుగ్గ పోట్లు పొడవద్దు...." అన్నాడు.

"నాన్నా.... మరేమో ఆ అబ్బాయి బుద్ధిమంతుడు కాదని ఎవరైనా చెప్తే?...." అంది తులసి భయం భయంగా.

"ఏముందీ.... సంబంధం కాన్సిల్...."

"అమ్మా చూడవే నాన్న సంబంధం కాన్సిలంటున్నాడు?" అంది బుంగమూతి పెట్టి తులసి.

"కాన్సిల్ చెయ్యక?.... కుర్రాడు బుద్ధిమంతుడు కాకపోతే వీపు బద్దలుకొట్టి పుట్టింటికి పంపించేస్తాడు మాటిమాటికీ...." అంది విశాలక్షి.

"ఆ.... నేను మాత్రం పూర్కుంటానా.... నువ్వు నాన్నని బుగ్గ పోట్లు పొడిచినట్టు వాడ్ని పళ్లాడేలా బుగ్గపోట్లు పొడుస్తా.... తెల్సా...." అంది తులసి చక్రల్లా కళ్ళని తిప్పుతూ.

"మాప్మ్మె....మాప్మ్మె...." మురిసిపోయింది విశాలాక్షి "కానీ ఎన్ని బుగ్గపోట్లు పొడిచినా మొగుడన్నాక వాడూ వీడూ అనకూడదమ్మా.... వారు ఆయన అనాలి...."

"మీరింత నోరుమూస్తారా? .... ఇంకా పెళ్లి పెటాకులూ ఏమీ కాలేదు.... బుగ్గపోట్లదాకా వచ్చేశారు...." చిందులేశాడు సోమరాజు.

"ఎంటా చిందులు?" విశాలాక్షి సోమరాజు బుగ్గమీద పొడిచింది.

"నాన్నా.... ఇదేంటో చూడు కిందపడింది." తులసి సోమరాజు చేతిలో పెట్టింది.

అది సోమరాజు పన్ను!!

రెండ్రోజుల తరువాత సోమరాజు హైదరాబాదు వెళ్ళి తన స్నేహితుడు రామారావు ఇంట్లో దిగాడు.

"మీ సెక్రటేరియట్‌లోనే హెల్త్ డిపార్టుమెంట్లో శివానందం అనే అబ్బాయి వున్నాడు నీకు తెలుసా?" భోజనాల దగ్గర సోమరాజు రామారావుని అడిగాడు.

"ఎందుకూ?...." అడిగాడు రామారావు.

"అన్నయ్యగారు ఏదో అడుగుతున్నారు ... ఆ విషయం తెలిస్తే తెలీదో చెప్పాలిగానీ ఎందుకూ అని అడుగుతారేం?....ఎందుకో మీకెందుకూ?...." అంటూ బుగ్గమీద పొడిచింది రామారావు భార్య.


రామారావు బుగ్గ రుద్దుకున్నాడు.

సోమరాజు మెచ్చికోలుగా చూస్తూ తల వూగించాడు.

"మీ యింట్లో కూడా అన్నీ మా యింట్లో పద్ధతులే...."

"ఏంటి?...." అన్నాడు రామారావు.

అది ఆర్ట్ కాదంటున్నా ఎవరో కొత్తవాని అడుగుతాడు...




"అబ్బే....ఏం లేదుగానీ....శివానందం తెల్సా....హెల్త్ డిపార్ట్మెంట్లో పనిచేస్తాడు?"

"తెలీదు ఏం?"

"మా అమ్మాయికి సంబంధం వచ్చింది....ఆ అబ్బాయి, అతని తల్లితండ్రులు వచ్చి చూసెళ్ళారు....వాళ్ళకి మన అమ్మాయి నచ్చింది అతను ఎలాంటివాడో కనుక్కుందామనీ...."

"దాందేముందీ....ఈవేళ నాతోబాటు సెక్రటేరియట్ కి రా....

కలిసే ఎంక్వయిరీ చేద్దాం....హెల్త్ డిపార్టుమెంట్లో నాకు తెలిసిన
ర్శ కూడా ఉన్నారు...."

"ఆ అబ్బాయి పంచేసే డిపార్టుమెంటుకే వెళ్ళి ఆ అబ్బాయి ఎదురు
నే ఎంక్వయిరీ చేస్తారా?....అలా ఏం బావుంటుంది?" లీల రామారావు
గమీద పొడిచింది.

"అబ్బా!....ఆ అబ్బాయికి తెలీకుండా, ఆ అబ్బాయికి కనబడకుం
నే ఎంక్వయిరీ చేస్తాంలేవే....మాకా మాత్రం తెలీదా యేం?" అన్నాడు
మారావు బుగ్గరుద్దుకుంటూ.

"అంతా మా యింటి పద్ధతులే...." పెరుగు కలుపుతూ సంతో
ంగా అన్నాడు సోమరాజు.

భోజనం అయిన తరువాత రామారావూ, సోమరాజూ సెక్రటేరి
ంట్ వెళ్ళారు.

సెక్రటేరియట్‌లో కారిడార్‌లో నడుస్తుండగా సోమరాజు నిలువునా
ేల్‌మని పడిపోయాడు.

రామారావు కంగారుగా కిందికి వంగి సోమరాజు మొహంలో
ంహం పెట్టి చూశాడు. సోమరాజు మూర్ఛపోయి ఉన్నాడు.

గబగబ నీళ్ళు తెచ్చి సోమరాజు ముఖంమీద చల్లారు. సోమరాజు
ల్లగా కళ్ళు తెరిచి లేచి కూర్చున్నాడు.

"నీలాంటి వాడు మూర్ఛపోడం సహజమేలే....పల్లెటూరినుండి
ాదరాబాదులాంటి నగరానికి వచ్చి అదీ ఇలాంటి పెద్దపెద్ద బిల్డింగులు
న్న సెక్రటేరియట్‌ని చూస్తే అలానే మూర్ఛపోతారు" అన్నాడు రామా
వు.

"అబ్బే....అదేం కాదులే....కళ్ళు తిరిగి మూర్ఛపోయాను...."
ని లేచి నిల్చున్నాడు సోమరాజు.

"పద....మా డిపార్టుమెంటుకెళ్ళి అటెండెన్సు రిజిస్టరులో సంతకం
సిన తరువాత ఎంక్వయిరీ ప్రారంభించుదాం...." అన్నాడు రామారావు.

ఇద్దరూ నాలుగడుగులు వేశాక సోమరాజు మళ్ళీ మూర్ఛపోయాడు.

రామారావు మళ్ళీ కంగారుగా పరుగెత్తుకెళ్లి నీళ్ళు తెచ్చి సోమరాజు ముఖం మీద చల్లాడు.

సోమరాజు నీర్సంగా కళ్ళు తెరిచాడు

"ఎందుకలా మూర్ఛపోతున్నావ్?.... నీకు మూర్ఛల రోగం ఉందా?" అడిగాడు రామారావ్.

"మూర్ఛలరోగమా పాడా?....నాకు రక్తాన్ని చూస్తే కళ్ళు తిరుగుతాయ్...." అన్నాడు సోమరాజు.

"రక్తమా?....ఎక్కడ?....ఎక్కడ?" కంగారుగా చుట్టూ చూశాడు రామారావ్.

"అదేమిటి గోడలనిండా కనిపిస్తుంటేనూ?"

రామారావు ఘొల్లున నవ్వాడు.

"హోర్నీ....అది రక్తం అనుకుంటున్నావా?"

"మరి?" ఆశ్చర్యంగా అడిగాడు సోమరాజు.

"అవి కిళ్ళీ ఉమ్ములు....మా వాళ్ళు కిళ్ళీలు నమిలి ఉమ్ములు ఆఫీసుగోడలమీదే వూస్తారు...."

సోమరాజు ముఖం చిట్లించాడు.

"అదేంటీ?".... ఆఫీసులో గోడలమీదా, కారిడార్ల మీద ఉమ్ములుయడం ఏంటి?....ఇది సెక్రటేరియట్ కదా—ఇక్కడ మన ముఖ్యమంత్రయిన అన్నగారుంటారు....ఇంకా ఇతర మంత్రులైన చిన్నగార్లుంటారు....ఇంకా ఐయ్యేయ్యస్ ఆఫీసర్లయిన బుల్లెన్నగార్లుంటారు....వాళ్ళకైనా తోచదా? వాళ్ళుండే ఆఫీసు నీటుగా ఉండాలని వాళ్ళకనిపించదా?.... అన్నగారూ ఇతర మంత్రులూ ఈ ఉమ్ముల మధ్యనుండి నడిచేళ్తారా? వాళ్ళు మీ స్టాఫ్‌ని ఏమీ అనరా...." సోమరాజు దంగైపోతూ అన్నాడు.

రామారావు ఏదో చెప్పబోయేంతలో "పక్కకి జరగండి పక్కకి జరగండి....మినిస్టరు గారొస్తున్నారు" అనే కేకలు వినబడ్డాయ్.

సోమరాజు, రామారావ్ ఓ పక్కకి జరిగి నిలుచున్నారు.

మినిస్టరుగారు ఎర్రని పెదాల్తో, బుగ్గనిండా కిళ్ళీతో హుందాగా నడుచుకొస్తున్నారు. ఆయన వెనకగా అతని సెక్రటరీలు, పీయేలు, ఒక ఐయ్యేయస్ ఆఫీసరు, డఫేదారూ, డ్రైవరూ కూడా వస్తున్నారు. అందరి పెదాలు ఎర్రగా, బుగ్గలనుండా కిళ్లీలు ఉన్నాయి.

మినిస్టరు, సోమరాజు, రామారావులని దాటి రెండడుగులు వేశాడు.

"యాక్....థూ...."

మినిస్టరుగారు ఉమ్మిన కిళ్ళీ ఉమ్మి గోడమీద ఎర్రగా, మోడ్రన్ ఆర్ట్‌లాగా పడింది.

మినిస్టరుగారు భుజం ఎత్తి మూతి బుజానికి రుద్దుకుంటూ ముందుకు అడుగులు వేశారు.

"థూ........"

"యాక్....థూ...."

"క....ర్ర్....థూ...."

థూ....థూ...."

మినిస్టరుగారి సెక్రటరీ, పీయే, అయ్యేయ్యస్ ఆఫీసరూ, డఫేదారూ అందరూ కిళ్ళీ ఉమ్ములు వూచుకుంటూ మినిస్టరుగార్ని ఫాలో అవుతూ వెళ్ళిపోయారు.

ఆఖర్ని మిగిలిన డ్రైవరు ముఖం చిట్లించి చిందులు వేయసాగాడు.

"అర్రే....ఇస్కీ—మా అస్మంటి గరీబోళ్ళని అందరూ సిన్న సూపే చూస్తర్....నీయవ్వ...."

"ఎవరయ్యా నిన్ను చిన్నచూపు చూసింది?" అడిగాడు సోమరాజు.

"ఇంకెవరు? ఇప్పుడుపోలే....ఆళ్ళందరు ఉమ్మేతందుకు నాకు జర్రంత జగా ఉంచిర్రా?....ఇస్కీ...."

"ఆ మూల ఉమ్మితొట్టి ఉంది కదయ్యా....దాంట్లో ఉయ్యరాదా?—"

డ్రైవరు కోపంగా చూశాడు సోమరాజు వంక.

"అండ్ల ఎవడైనా ఉమ్ముతాడా—ఫాల్తూ నాకొడుకులు ఉమ్ముతారు అండ్ల...." అని అటూఇటూ వెదికి తెల్లగా ఖాళీగా కనిపించిన

గోడని చూసి—" వరేవ్వా—కిస్మత్ అంటే గిట్లా ఉండాల—" అని సర్రున అక్కడికి పరుగెత్తి గోడని ఎరుపుచేసి వెళ్ళిపోయాడు.

"ఒక్క సెక్రటేరియట్టే కాదు—ఇక్కడ ఉన్న మిగతా ప్రభుత్వ కార్యాలయాలూ, ఆస్పత్రులూ అన్నీ అలానే ఉంటాయ్—" అన్నాడు రామారావు, "నువ్వింకా చార్మినార్ ఏరియా చూడ్లేదు—అక్కడ బిల్డింగులే కాదు....రోడ్లుకూడా మొత్తం ఎర్రగా ఉంటాయ్....సర్లేగానీ పద మా డిపార్టుమెంటు పైనుంది...."

ఇద్దరూ మెట్లెక్కసాగారు.

ఇంతలో పైనుండి పెద్దగా శబ్దం వచ్చింది.

"క్....ర్....ర్....హక్—థూ...."

మరుక్షణం రంగు సోమరాజు భుజాలని తడిపింది.

సోమరాజు భయంకరంగా అరుస్తూ, నిప్పులు కురిపిస్తూ పిడికిళ్ళు బిగించి పైకి చూశాడు. పైనున్న అతను సోమరాజుని చూసి "అర్రె—" అంటూ నాలుక్కరుచుకున్నాడు.

× × ×

హైదరాబాదు నుండి పూరికెళ్ళిపోయి ఇంట్లోకి అడుగుపెట్టగానే విశాలాక్షి అడిగింది.

"అబ్బాయి గురించి కనుక్కున్నారా?—బుద్ధిమంతుడేనా?—"

"అబ్బాయి లేదు గిబ్బాయిలేదు—సంబంధం కాన్సిల్—" అన్నాడు పళ్ళు కొట్టకరుస్తూ సోమరాజు.

"ఏం?—అబ్బాయి బుద్ధిమంతుడు కాడా?"

"వాడా—వాడట్టి జులాయి వెధవ—దగుల్బాజీ—పుండాకోర్—వాడికి ఒక్కటిచ్చా—వాడు నాకు రెండిచ్చాడు—నేను వాడికి నాలుగు తగల్నిచ్చా—కుస్తీ పట్టాం ఇద్దరం—"

"ఎందుకూ?—" విశాలాక్షి ఆశ్చర్యపోయింది.

"ఎందుకా?—నేను ఆఫీసు మెట్లెక్కుతుంటే కిళ్ళీ మెత్తగా నమిలి నామీద ఇంత ఉమ్మాడు ఎర్రగా—"

సోమిరాజు చిందులు తొక్కసాగాడు.

*